# అబ్బో క్రికెట్

**గంటి రమాదేవి**

ఆ రోజు వార్తాపత్రిక చూసి అలకాపురి కాలనీ వాసులందరూ అదిరిపడ్డారు. అదరగొట్టే ఆ న్యూస్ వాళ్ళకి మాత్రమే.

మొన్నటి వార్తలు ఇవాళ రాసే పరమ బద్ధకిష్టు న్యూస్ పేపర్లో; ఓ పాంప్లెట్! ఎర్రటి కాగితం ప్రింటుచేసి పంపించారు.

అది చేతులు బొబ్బ లెక్కించేది ఆ వార్త

> **రమణమ్మగారు ఈడ్చికొట్టారు బాల్ని. జనంలోకి వెళ్ళి పడింది. పరుగులొచ్చాయి కానీ ఆట ఆగిపోయింది. ఆ బంతి తీసుకుని స్కూలు కుర్రాళ్ళు పారిపోయారు. కిరాణా కొట్లో మరో బంతి కొని తీసుకు వచ్చింది రమణమ్మ. ... ...**

"అలకాపూరి పార్కులో— ఆదివారంనాడు వన్ డే క్రికెట్ మ్యాచ్. న్యూజీలాండ్ ఇండియాల మధ్య! టిక్కెట్టు రూ.5, 3,1.

క్రింద మరీ పెద్దక్షరా ల్లో...

"ఇది ఆల్ లేడీస్ క్రికెట్..." అని వుంది. ఆఖరు మాటలు చూసి మగాళ్ళంతా హుషారుగా ఈలవేసారు. కొంతమంది పేట్రేగిపోయి 'ఊళలు' వేసారు.

ఈ మేచ్ నగర శివార్లలో వుండే అలకాపురిలో ఆడతారా?

వరల్డ్కప్ ఎంత ఓడిపోతే మాత్రం ఇంత దిగజారిపోయారా?

మరి ఈ లేడీస్ ఎవరు?

పేరుపొందిన క్రికెటర్ల భార్యలు ఆడడం లేదు కదా!

ఇలాంటి చిన్న భూకంపం సృష్టించిన మాస్టర్ బ్రైన్ ఎవరో కాదు.

నీరజాక్షి!

భర్త న్యూజీలాండ్లో ఏదో ప్రైవేటు సంస్థలో కంప్యూటర్ ఇంజనీరుగా పనిచేస్తాడు.

నీరజాక్షి ఆరునెలలు అక్కడ వుండి మొన్ననే తిరిగొచ్చింది.

అప్పుడే ఫ్లాష్లా ఒక ఐడియా వచ్చింది. ఈ క్రికెట్ క్రేజ్ని కేష్ చేసుకుంటే.

అందులో కొంతమందికి క్రికెట్ బ్యాట్ పట్టుకోవడంకూడా రాదు. పదిహేను రోజుల 'మాస్టర్ ప్లాన్' తర్వాత లేడీస్ క్రికెట్ క్రిష్టలైజయి ఒక రూపానికొచ్చింది.

ఆటలో రెండు టీములుండాలి.

ఒకటి న్యూజీలాండ్ టీము. తను కొంతకాలం అక్కడుంది కాబట్టి, ఎలాగూ తను కేప్టెన్గా వుండక తప్పదు కనుక, తన టీములో వాళ్ళంతా న్యూజీలాండర్స్. వచ్చిన చిక్కు ఎక్కడంటే— ఇండియాతో. ఆ టీములో ఎవరికీ క్రికెట్ రాదు. మహిళా మండలి మెంబర్సే. ఆవేశంగా అట్టులతో అట్టహాసం మాత్రం బాగా వెయ్యగలరు.

నీరజాక్షి వెనక్కి జంకే రకం కాదు. ఆ రోజే మహిళా మీటింగ్ ఏర్పాటుచేసింది.

"భారత ఆడది ధైర్యానికి సాహసానికి మారుపేరు. అనసూయ, సావిత్రి, సారీ—ఝూన్సీలక్ష్మీభాయి, అహ్మద్నగర్ రాజకుమారి, రుద్రమదేవి సాహసానికి మారుపేర్లు. వీళ్ళంతా మనకన్నా పెద్ద వాళ్ళే! చిన్నవాళ్ళమైవుండి మనం క్రికెట్ ఆడకపోవడం విచారకరం. శోచనీయం—బాధాకరం—భయంకరం— ఆ.

మహిళా మండలిలో నుంచి ఒకావిడ లేచింది.

"నేను బ్యాట్ పట్టుకోగలను. అది చాలా?" అంది ఆవేశంగా.

"చాలు—చాలు— బంతి మీద కొచ్చినప్పుడు దాన్ని బాదాలి..."

"నేను మా కుర్రాడి బ్యాటు మోశాను. బంతి కూడా విసిరాను— ఆడుతూంటే లోపలికొస్తేనూ..."

"యస్—మీరు బౌలర్గా రాణిస్తారు..."

ఆ తర్వాత చర్చ. క్రికెట్ యూనిఫాం గురించి మొదలైంది.

వయస్సులో చిన్నవాళ్ళు, తెల్లప్యాంటు, చొక్కా వేసుకోవడానికి వప్పుకున్నారు. సీనియర్లు వప్పుకోలేదు.

చివరికి అంతా మహారాష్ట్ర స్టయిల్లో చీర బిగుతుగా కట్టుకోవడానికి గోచీలా బిగించడానికి వప్పుకున్నారు.

ఇక స్పోర్ట్సు మెటీరియల్ కొనడానికి సొమ్ములు.

"మరి గ్రౌండ్ రెంట్, మేట్, వికెట్స్— వీటన్నింటికి డబ్బు కావాలి.." నీరజాక్షి చెప్పింది.

రెండు క్షణాల నిశ్శబ్దం అనంతరం ఇండియా ఆటగత్తెల్లో ఒకావిడ అంది.

"నాకు కుదరదమ్మోయ్! ఈ ఆటలు నా వల్ల కాదు..."

"మర్చేపోయాను—నాకూ కుదరదు. మా మరదలికి పెళ్ళి వారొస్తున్నారు" ఇంకో ఆవిడ అంది.

"నాకు ఎగ్జావ్స్..."

"నాకు నడుం నొప్పి..."

"వంటెవడు చేస్తాడు ఆ రోజు..."

"ఎండనబడి ఆడకపోతేనేం..."

"సమాజ సేవ చేద్దాం. అది ఈజీ... పెంటకుప్పల దగ్గర ఫొటోలు— మేకప్ చెరగదు. వళ్ళు అలవదు" ఇలా తలో రకంగా అన్నారు.

"చూడండి సోదరీ మణులూ... వదినలూ... మరదళ్ళూ... ఈ ఆటవల్ల వుండే లాభాలు మీకు తెలీదల్లే వుంది. మాంఛి ప్లేయర్స్. ఫారిన్ కార్లు బహుమానంగా ఇస్తారు. ఫారిన్ ట్రిప్స్.. కొందరికి మంచి కంపెనీల్లో ఉద్యోగాలు. మన క్రికెటర్లందరూ, బ్యాంకుల్లోను, మంచి ఫారెన్ కంపెనీల్లోను ఉద్యోగాలు ఫైవ్స్టార్ హోటల్సులో బసా... ఆ తర్వాత;

నీరజాక్షి ఊరించింది.

"నేను ఐదు రూపాయిలిస్తాను—"

"నేను పదకొండు..."

"రూపాయి పావలా..."

నీరజాక్షి వాళ్ళ మాటలు విని చిరాగ్గ అంది.

"ఇదేమన్నా పెళ్ళి చదివింపులా? మొత్తం ఖర్చు ఐదారువేలవుతుంది. అంటే మీరు కనీసం వంద వేసుకోండి. కణవా బాకీ నేజూసుకుంటా..." మర్చిపోయాను—టీవీలో పడ్తారు. మీ అదృష్టం బాగుంటే టీవీ స్టార్ తర్వాత తెలుగుస్టార్ తర్వాత హిందీ..."

అందరూ నవ్వుకున్నారు.

మీటింగ్ అయిపోయి వెళ్ళిపోతూంటే కాలేజీ స్టూడెంట్ కంప్లేయర్ అడిగింది.

"అదిగో ఆవిడని అంత ఉబ్బేసావు. ఆవిడ లావుగా, రుబ్బజుట్టుతో వుంటుంది కదా ఎవరితో పోల్చావు...

'సూరేకాంతం!'

* * * * *

శనివారం రాత్రి హఠాత్తుగా గుర్తుకొచ్చింది నీరజకు. అంపైర్లు కావాలి.

నీరజాక్షికి వాళ్ళ అమ్మమ్మ, పెద్దత్త గుర్తుకొచ్చారు.

అంపైరింగ్కు వెయ్యడానికి పెద్దత్త వప్పుకుంది. అమ్మమ్మను వప్పించుకోవడానికి మెంటల్గా ప్రిపేర్ అవుతూ



పెళ్ళి

"మన పెళ్ళి గురించి మీ నాన్నకి చెప్తే ఏమన్నాడు లతా?"

"వాడ్నయినా సరిగ్గా చూసుకుని ఏడు అన్నాడు"

"ఆ?!?!"

—ఎం.వి. కిరణ్ కుమార్ (విజయవాడ)




### ఆకలి

కుందేలు, పులి ఒక హోటల్ కు వెళ్ళాయి.

"నాకో భేల్‌పూరి"— ఆర్డర్ చేసింది కుందేలు.

"మరి నీ పులి స్నేహితుడికో?" అడిగాడు సర్వర్.

"అతనికి ఆకలి లేదు!" చెప్పింది కుందేలు.

"నీకెలా తెలుసు?"

"ఎలా ఏమిటీ? అతనాకలిగా వుంటే నేనిక్కడ ఎదురుగా కూర్చుని ఉండేదానినా?" చెప్పింది కుందేలు.

—జోకర్ (హైదరాబాద్)

ఆవిడ దగ్గరగా వెళ్ళింది.

"అమ్మమ్మాఁ! క్రికెట్‌లో అంపైరు వుంటాడు—"

"నాకు తెలుసులేవమ్మా! ఆటగాళ్ళ చెమట చొక్కాలు పట్టుకునే ఆయనేగా..."

"ఆ... మా న్యూజిలాండ్ ఇండియా క్రికెట్ గేముకు నువ్వే రెండో అంపయిర్..."

"ఛీ... ఛీ... అలాంటి వెధవ పని నే చెయ్యను గాక చెయ్యను..."

"సరే—నువ్వే పట్టుకోనక్కరలేదు. మన పని మనిషిని నీ పక్కనే వుండమంటా—అది పట్టుకుంటుంది. ఇది క్రికెట్ గేములో మామూలే. క్రికెటర్ పరుగెత్తలేకపోతే ఓ రన్నర్‌ని పెట్టుకోరూ!..."

ఆవిడ మొత్తంమీద వప్పుకుంది.

ఆదివారం రానే వచ్చింది.

* * * * *

కాలనీ ప్లేగ్రౌండ్—కమ్—పార్క్‌లో న్యూజీలాండ్–ఇండియా 'ఆల్ లేడీస్ క్రికెట్ గేము' మొదలైంది.

టాస్ వేసారు.

ఇండియా టాస్ గెలిచింది.

"బెస్ట్ ఆఫ్ లక్. కెప్టెన్ రమణమ్మగారు. మీరు ఇండియా కెప్టెన్‌గా ఆడుతున్న మొదటి వన్‌డే ఇంటర్నేషనల్ నా అభినందనలు— బెస్ట్ ఆఫ్ లక్—

"ఆ... ఆ... ఏం లక్కో — ఏమో!— ఆనవాయితీగా ఓడిపోకుండా వుంటే చాలు...

కెప్టెన్ రమణమ్మగారు బ్యాటింగ్‌కు దిగింది.

"వెధవ బేట్ ఇంత బరువుండి చచ్చిందేమిటే" బ్యాటు ఎత్తుతూ అరిచిందావిడ.

మొదటి బాల్ వేసారు... న్యూజీలాండ్ వాళ్ళు.

వికెట్‌కు అర ఫర్లాంగు నుంచి దూసుకుపోయిందది. రమణమ్మగారు, ఇంకో ప్లేయరు వికెట్ల మధ్య పరుగెత్తారు.

జనం ఒకటే నవ్వు ఆ పరుగు చూసి.

ఆ బాల్ తిరిగి తెచ్చే లోపల ఏడు రన్లు చేసారు.

ఈసారి బాలు మరీ దగ్గరగా వచ్చింది— అంటే అరఫర్లాంగు కన్న తక్కువన్నమాట.

మరో పన్నెండు పరుగులు వచ్చాయి ఇండియాకి.

నీరజాక్షితెలివిగా బౌలింగు మార్చింది

కాలేజీలో రెగ్యులర్‌గా ఆడే పిల్లచేత వేయించింది.

లైన్ అండ్ లెంగ్త్ మెయిన్‌టేయిన్ చేస్తూ బంతి వేసిందామె. రమణమ్మగారు ఈడ్చి కొట్టారు ఆ బాల్‌ని.

జనంలోకి వెళ్ళి పడింది.

పరుగులొచ్చాయి కాని ఆట ఆగిపోయింది. ఆ బంతి తీసుకుని స్కూలు కుర్రాళ్ళు పారిపోయారు.

కిరాణా కొట్లో మరో బంతి కొని తీసుకువచ్చింది రమణమ్మ— రబ్బరు బాలు.

ఈసారి మళ్ళీ బాలును ఈడ్చి కొట్టింది. అది జనం లోకి వెళ్ళి పడింది.

''దొంగ సచ్చినాళ్ళల్లారా? ఈ సారైనా బాలు ఇస్తారా?'' అని అరిచింది ఆవిడ.

అంతే టక్కున బాలు గ్రౌండ్‌లో పడింది.

నీరజాక్షిబౌలింగ్ మార్చింది. రమణమ్మ దెబ్బకు తిరుగులేదు. నీరజాక్షి తన టీముతో కన్సల్టేషన్సు మొదలు పెట్టింది

''ఈవిడ మరీ డేంజరస్‌గా తయారైంది. ఏమిటి రహస్యం?...'' అంది

''బంతి కొడుతున్నప్పుడు ఆవిడ భర్తనూహించుకుని వుంటుంది. గరిటో, అట్లకాడో ఆయన మీదకు ఆవిడ సరదాగా విసుర్తూ వుంటుంది. కదా!'' అంది ఒక ప్లేయర్.

''సరే! ఈవిడ ఎవరికి భయపడ్తుంది?''

''పనిమనిషికి. 'నేను పని మానేస్తాను అమ్మగారు' అంటే ఆవిడ ఏకాగ్రత దెబ్బతింటుంది.

నీరజాక్షి తన బౌలరుకి ఆ ట్రిప్ ఇచ్చింది.

''నేను పని మానేస్తా అమ్మాగారూ...'' అని అరుస్తూ బంతి వేసింది బౌలర్.

రమణమ్మగారు కొట్టిన బంతి గాల్లోకి లేచింది. అది పట్టుకోవడానికి ప్లేయర్లంతా పరుగెత్తారు. అది నీరజాక్షి అమ్మమ్మ చేతిలో పడింది.

''అమ్మమ్మా! నువ్వు అంపయిరువి. నువ్వు కేచ్ పట్టకూడదు—'' విరాగ్గా అంది నీరజాక్షి.

''పనిలేకుండా చూస్తూ వుండడం నా వల్లగాదు. నేను ఆడ్తాను..''

నీరజాక్షి తల పట్టుకు కూర్చుంది.

ఇంతకీ రమణమ్మ ఔటా? కాదా?

అంపయిర్ ఆడకూడదు కాబట్టి ఆవిడ ఔటు కాదు. కాని....

కాదంటే ఈ ముసలి అంపైర్ అలుగుతుందే— రోజూ తల వాచిపోతుంది ఆవిడ తిట్లతో.

ఆట అయిన తర్వాత కొంతసేపు అంపైర్ కూడా ఆడొచ్చు అన్న రూలు (!) ప్రకారం ఆవిడను వప్పించింది.

ఆటలో మళ్ళీ బంతులు అదుపు తప్పాయి. ఒక బౌలర్ సూటిగా ఒక ఇంటి అద్దానికి కొట్టింది.

పెద్దగొడవ అయి ఆట ఆగిపోయింది

నిలబడి, నిలబడి విసుగు పుట్టుతోందని న్యూజీలాండ్ జట్టు గొడవచేసారు.

అప్పటికే ఇండియా నూటయాభై పరుగులుచేసేసింది. అసలు ఆ లెక్క తప్పని కొందరి వాదన. ఎవరి గొడవల్లో వాళ్ళుండగా ఇష్టమొచ్చిన లెక్కతో నూట యాభై అంకెకి తీసుకొచ్చేసారు.

లంచ్ అవర్ అనేసరికి కొంతమంది ఇంటికెళ్ళిపోయారు.

రెండు గంటలకు మొదలవవలసిన మేచ్ మూడుగంటలకు మొదలైంది.

'' ఎందుకంటే భోజనం చేసి కొంగు వాలిస్తే గాని మేం ఆడలేం'' అని కొంతమంది అనటంతో.

ఇండియా బౌలింగ్ మొదలెట్టింది.

రమణమ్మగారే ఆఫ్బ్రేక్ బాల్స్ వేస్తానని పట్టుపట్టింది. మిగిలిన వాళ్ళంతా ''ఇక మేం ఎందుకు? టీ తాగి సినిమా చూస్తాం'' అని వెళ్ళిపోయారు.

అయిదయింది.

''నేను వెళ్ళాలి అసలే తెలుగు సినిమా కూడాను..'' అని అందరూ ఆట ఆపేసారు.

రిజల్టు తేలలేదు.

ఇండియా గెలిచిందా? న్యూజీలాండ్ గెలిచిందా? మైదానంలో పెద్ద గొడవ జరిగింది.

ఆఖరున అందరూ అంపైర్ని ఆశ్రయించారు.



## గర్ల్ ఫ్రెండ్

ఆరోజు ఉన్నట్టుండి పురుషుల క్లబ్‌లో స్త్రీలు కూడా కన్పించారు రేవంత్‌కు! వెంటనే క్లబ్ ఓనర్‌ని అడిగాడు— ''ఇవాళ్టినుంచి సభ్యులు వారి భార్యల్నికూడా తీసుకొని రావచ్చు!'' అని చెప్పాడు ఓనర్.

''మరి నాకు పెళ్ళికాలేదే? గర్ల్ ఫ్రెండ్‌ని తెచ్చుకోవచ్చా?'' అడిగాడు రేవంత్.

''తెచ్చుకోచ్చు. కానీ... ఆమె మాత్రం మన సభ్యుల్లో ఎవరి భార్య అయినా అయి వుండాలి'' బదులిచ్చాడు క్లబ్ ఓనర్.

—జోకర్ (హైదరాబాద్)

''ఈ మేచ్‌లో న్యూజీలాండ్ నెగ్గింది...'' అని ప్రకటించింది ఆవిడ.

''అన్యాయం! మీ మనవరాలు న్యూజిలాండ్ తరపున ఆడుతూంది కాబట్టి అలా అంటున్నారు— మేం వప్పుకోం.''

కొంతమంది కుర్రాళ్ళు మైదానం లోకి దూసుకువచ్చారు.

''ఇది భారతదేశం ప్రిస్టేజి ప్రశ్న. మేం వప్పుకోం నీరజాక్షి అమ్మమ్మ వాళ్ళందరికేసి జాలిగా చూసి అంది.

''నేను మాత్రం ఏం చెయ్యను? మనం ఓడిపోవడం అలవాటు గదా ఎలా తప్పించను ''

గుంపులో సణుగుడు మొదలైంది.


''అదీ పాయింటే '' అని అందరూ వప్పుకున్నారు.

న్యూజీలాండ్ గెలిచిన సంతోషం నీరజాక్షికి ఎక్కువసేపుండలేదు.

కిటికీ అద్దాలు పగిలిన దానికి, బాల్స్‌కి బ్యాట్స్‌కి, ప్యాడ్స్‌కి ఖర్చు తడిసి మోపెడయింది. భర్త దారి ఖర్చులకిచ్చిన మొత్తం ఖర్చయిపోయింది.

* * * * *

పులిమీద పుట్రలా, టీవీ వాడొచ్చా







### పెళ్ళికొడుకు

''ఊరంతా తిరిగా పెళ్ళి చేసుకుందామని. ఎవ్వరూ నాకు పిల్లనివ్వనన్నారు''

''తర్వాతేం చేద్దామనుకుంటున్నావ్?''

''ఇంక చేసేదేం వుంది? వున్న ఇద్దరు పెళ్ళాల్తోనే ఎలాగోలా కాలం వెళ్ళబుచ్చాల్సిందే''

—టింకూ (ఇంటికన్నె)





## మోడల్

బొమ్మ వేయటం పూర్తిచేశాక తన ముందు కూర్చునివున్న మోడల్‌ని ముద్దు పెట్టుకున్నాడు రేవంత్.

''ఇలా ప్రతి మోడల్‌ని ముద్దు పెట్టుకోవడం మీ కలవాటా?'' సిగ్గుపడ్తూ అడిగింది రేవతి.

''లేదు! ఇదే మొదటిసారి...!'

''ఇంతవరకూ ఎన్ని మోడల్స్ ఉపయోగించారు?''

''మూడు! మొదటిది రోజా పువ్వు, రెండోది అరటిపండు, మూడోది ఉల్లిపాయ!'' బదులిచ్చాడు రేవంత్.

—జోకర్ (హైదరాబాద్)

డు మూడోరోజు. మూడువేలు బిల్లయింది.

ఎందుకు మొదలెట్టానా దేముడా అనుకుంటూ వుండగా న్యూజిలాండ్ నీరజాక్షి భర్త ఉరుములేని పిడుగులా ఊడిపడ్డాడు.

నీరజాక్షి మొగుడు పంథశాసనుడు. ఆల్ లేడీస్ క్రికెట్ మేచ్ గురించీ, నీరజాక్షి చేసిన నిర్వాకం విని అగ్గిబరాటాగా మారి నీరజాక్షిని వదిలేస్తాడా?

క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న మహిళలంతా టెన్షన్‌తో, ఉత్కంఠతోను, రోజులు గడిపారు.

ఏదో ఎక్స్‌పెక్టేషన్!

అయితే, అందర్నీ నిరాశపరుస్తూ నీరజాక్షి భర్తతో వెళ్ళిపోయింది.

* * * * *

ఆరునెలలు గడిచిపోయాయి.

హఠాత్తుగా ఊడిపడింది నీరజాక్షి. తిరిగి పాత మిత్రులందరినీ కలుసుకుంది

''రత్నాల నెక్లెసు, ఒక వి.సి.ఆర్., టీవీ, ఫ్లాటుకు ఎడ్వాన్సు ఇవన్నీ ఏర్పర్చుకున్నామే!'' అంది గర్వంగా అందరికేసి చూస్తూ.

క్షణంలో వెయ్యోవంతులో అందరి మూతులు ముడుచుకుపోయాయి.

నవ్వుతూ అన్నారు వాళ్ళు, ఫీలింగులు మార్చేస్తూ.

''బాగా సంపాదిస్తున్నాడా మీ ఆయన?''

''సంపాదన మామూలే. ఇదంతా మన క్రికెట్ మేచ్ మహత్యం....''

''అదేమిటే అది ఫ్లాప్ అయింది కదా—''

''లేదు బ్రహ్మాండంగా హిట్టయింది వాళ్ళంతా నోరు వెళ్ళబెట్టి చూశారు నీరజాక్షి చెప్పడం మొదలుపెట్టింది.

''మన ఆట టీవీ కవరేజి ఇచ్చాం కదా... మన బ్యాటింగ్, బౌలింగ్, రన్నింగు చాలా బాగా కవరు చేసాడు. అది చూసిన నేనే అదిరిపోయాను. మనం గోచీలు ఎగగట్టి, పరుగెడుతూంటే ఆహాహా ఆ సొగసు, ఆ దౌడు ఏమని చెప్పేది. అంపయిర్‌గారు కూడా 'కేచ్' పట్టడం. ఆఖరికి ఆవిడ డేసిషన్—ఓహ్హో.. కడుపు చెక్కలయ్యేటట్టు నవ్వానంటే నమ్మండి.

ఇది మా వారు అక్కడ లోకల్ టీవీ ప్రొడ్యూసర్‌కి చూపించారు. ఆయన దీనికి 'ఇండియన్ ఉమెన్ ఇన్ ఏక్షన్'' అన్న పేరుతో మంచి ప్రాపగాండా ఇచ్చి సబ్ టైటిల్సు వేసి రిలీజ్ చేసాడు. చూసిన వాళ్ళంతా మన ఆట చూసి నవ్వలేక ఆయాస పడిపోయారు. పైగా ఇంగ్లీషులో తర్జుమా డైలాగులు పెట్టారు మన మాటలకు ఆ వచ్చిన రాయల్టీతోనే ఇవన్నీ కొన్నాం.''

అంటూ పెద్ద బాక్సు తెరిచింది నీరజాక్షి. దాన్నిండా కళ్ళు జిగేల్మనిపించే పట్టుచీరెలు.

''ఇవన్నీ మీకూ '' అంది వరసగా పంచి పెడుతూ...

''చాలా థాంక్స్...''

''ఇంకా అయిపోలేదు— మీకు ఒక్కొక్కరికి ఒక స్వీటు బాక్స్ న్యూజిలాండ్ చాక్‌లెట్లు...''

''ఆ...''

''మర్చిపో... ఒక్కొక్కరికి ఐదేసివేల చెక్కు...''

''ఆ....''

''అంతే ఇక లేవు...''

అందరికీ మూర్ఛవచ్చినంత పనైంది.

''క్రికెట్‌లో ఇంత డబ్బుందా?''

''ఎలా ఆడినా ఆ ఆట అంతే...'' అని ఆ గ్రూపులో చాలామందికి అర్థం కా(లే)దు.

*

